17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 25 మే 2024 పేజీలు 8

# చెరువులలో మురుగు కలువకుండా చర్యలు

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో అన్ని చెరువుల అభివృాఎద్ధి పనులు వేగంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటు న్నట్లు శాసన సభ్యులు అరెకపూడి గాంధీ తెలిపారు. హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఈర్ల చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృాఎద్ధి పనులలో భాగంగా రూ. 7 కోట్ల 73 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపడు తున్న చెరువులో మురుగు నీరు కలవకుండా చేపడుతున్న మురుగు నీటి మళ్లింపు కాల్వ నిర్మాణం పనులను శుక్రవారం ఎమ్మెల్యే గాంధీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చెరువులతో పాటు చెరువులోకి మురుగు నీరు చేరకుండా డ్రైనేజీ వ్యవస్థలను పటిష్టం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువుల సుందరీకరణతో పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని, పూర్తి పచ్చదనం, వాకింగ్ ట్రాక్, బోటింగ్, యోగా హాల్, ఐలాండ్, మూత్ర శాలలు తదితర సౌకర్యాలు కల్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్ ,బాబు మోహన్ మల్లేష్ , మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ ఉత్సవ్ మేళా ఆకట్టుకుంటున్న

# అవతార్ సినిమాలోని పాత్రలు

## మేళాను ప్రారంభించిన కార్పొరేటర్ కూన గౌరీష్ పారిజాత





సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ : సమ్మర్ ఉత్సవ్ మేళా పేరుతో కుత్బుల్లాపూర్, మున్సిపాలిటీ ఆఫీస్ పక్కన, హెచ్ఎంటి గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సమ్మర్ ఉత్సవ్ మేళాను శుక్రవారం సాయంత్రం కార్పొరేటర్ కూన గౌరీష్ పారిజాత ప్రారంభించారు.

మిగతా 3లో

## జూన్ 3వ తేది నుంచి పదవ తరగతి అడ్వాన్స్

# సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జూన్,3వ తేదినుంచి 13వ తేదివరకు పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ఓ ప్రకటనలో తెలిపారు. జూన్,3వ తేదిన ఫస్ట్ లాంగ్వేజ్ (గ్రూప్-ఏ), పార్ట్-1 (కాంపొజిట్ కోర్స్),పార్ట్-2 కాంపొజిట్ కోర్స్,జూన్,5వ తేదిన సెకండ్ లాంగ్వేజ్,జూన్, 6వ తేదిన ఇంగ్లీషు, జూన్,7వ తేదిన మ్యాథమెటిక్స్, జూన్,8వ తేదిన సైన్స్ పార్ట్-1 ఫిజికల్ సైన్స్,జూన్,10వ తేదిన సైన్స్ పార్ట్-2లో బయోలాజికల్ సైన్స్,జూన్,11న సోషల్ స్టడీస్,జూన్,12వ తేదిన ఓ.ఎస్.ఎస్.సి. మెయిన్ లాంగ్వేజ్ పేపర్ఐ (సంస్కృత్ ,అరబిక్),జూన్,13న ఓ.ఎస్.ఎస్.సి. పేపర్-2 (సాంస్కృత్,అరబిక్) పరీక్షలను ఉదయం 9.30 గంటలనుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.హైదరాబాద్ జిల్లాలో 35 పరీక్ష కేంద్రాల్లో 12,186 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని,విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని డి.ఈ.ఓ. ఆర్. రోహిణి పేర్కొన్నారు.

## రానున్న వర్షాకాలాన్ని అధిగమించేలా

# పనులలో వేగం పెంచాలి

## కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :ఈరోజు ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో పద్మనగర్ కాలనీ, న్యూ పద్మనగర్ నందు ఎస్.ఎన్.డి.పి నిధుల ద్వారా ప్రారంభించిన బాక్స్ టైప్ ట్రాక్ లైన్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...బాక్స్ డ్రైన్ పనుల్లో క్యాచ్ పిట్ నిర్మించకుండా నాణ్యత లోపంతో సదరు కాంట్రాక్టర్ పనులు చేస్తున్నారని కాలనీవాసులకు ఇబ్బందిగా సీవరేజ్ లైన్లు, కేబుల్స్ లైన్స్ మరియు త్రాగునీటి పైప్లైన్ లను నాల మధ్యలో లేకుండా నాల స్లాబ్ కిందనుండి వేయాలని జాప్యం లేకుండా వెంట వెంటనే పునరుద్ధరిస్తూ పనులు కొనసాగించాలని అని అన్నారు.వరదనీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రధాన రహదారిపై వరద నీటి కాలువ నిర్మించాలని తెలిపారు ఇప్పటికే పూర్తిచేసిన ఎస్.ఎన్.డి.పి నాలకు ఇరువైపులా సి.సి రోడ్డు ను కూడా వెంటనే వెయ్యాలి లేని పక్షాన పనులు వెంటనే నిలిపివేయాలని కాంట్రాక్టర్ కు చెప్పడం జరిగింది, అధికారులు వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ఒకరికొకరు సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రక్షణ చర్యలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, పద్మనగర్ కాలనీ అధ్యక్షులు జయవర్ధన్ రెడ్డి, వీరారెడ్డి, రామకృష్ణ, ఆంజనేయులు ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దెంచనాలకు జీవన సాఫల్య పురస్కారం



ముషీరాబాద్ మేజేర్ న్యూస్ : ప్రఖ్యాత జాతీయ స్థాయి కవి, ఆధునికానంతర రంగస్థల దర్శకుడు, దృశ్యకాల్పనికుడు (), నటుడు, కవిత్వ-రంగస్థల శిక్షణ గురువు, విమర్శకుడు మరియు జనపదం ఆధునిక సంచార నాటక సంస్థ (రిపర్టరీ) (40 సంవత్సరాలు) వ్యవస్థాపక దర్శకులు శ్రీనివాస్ దెంచనాల విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ జీవన సాఫల్య పురస్కారం-2024 ప్రదానోత్సవం. అణగారిన విశ్వకర్మ సామాజిక వర్గీయుల సామాజిక, సాంస్కృతిక, చారిత్రక, రాజకీయ అభివృద్ధి కోసం గత ఎనిమిది సంవత్సరాల నుండి అహర్నిశలూ కృషి చేస్తున్న విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా 2024, మే 26న సాయంత్రం 6 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం, మెయిన్ హాల్ నందు నిర్వహించే విశ్వకర్మ లెజెండరీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రఖ్యాత జాతీయ స్థాయి కవి, ఆధునికానంతర రంగస్థల దర్శకుడు, దృశ్యకాల్పనికుడు (), నటుడు, కవిత్వ-రంగస్థల శిక్షణ గురువు, విమర్శకుడు మరియు జనపదం ఆధునిక సంచార నాటక సంస్థ (రిపర్టరీ) (40 సంలు) వ్యవస్థాపక దర్శకులు బ్రహ్మశ్రీ శ్రీనివాస్ దెంచనాల గారికి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ జీవన సాఫల్య పురస్కారం-2024 ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక ,పర్యాటక శాఖామాత్యులు శ్రీ జూపల్లి కృష్ణ రావు చేతులమీదుగా అందజేయనున్నట్లు ప్రముఖ కవి, విశ్వకర్మ సామాజిక వర్గ సాహిత్య-సామాజిక-సాంస్కృతిక-రాజకీయఅభివృద్ధికోసం పనిచేస్తున్న స్వచ్ఛంద కార్యకర్త మరియు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాథుల పుష్పగిరి ఒక ప్రకటనలో తెలియజేసారు. శ్రీనివాస్ దెంచనాల గారు తన జీవిత సర్వస్వాన్ని ధారపోసి ఆధునికానంతర () తెలుగు వచన కవిత్వాన్ని, రంగస్థలాన్ని గత 40 సంల నుండి సృష్టించి ప్రచురిస్తున్నారు, ప్రదర్శిస్తున్నారు. కవిత్వం లోనూ నాటకం లోనూ ఒక ప్రత్యేకమైన తనదైన నూతన శైలినీ , వినూత్న శిల్పాన్ని సాధించారు. 1980 ల్లో ఇంకా అస్తిత్వ రాజకీయ సాహిత్య ఉద్యమాలు పుట్టక ముందే తన వృత్తి కులమే కాక తన చుట్టూ వున్న తక్కిన దళిత, బహుజన, ఆదివాసీ, స్త్రీ, మైనారిటీల గురించి, దుఃఖితుల గురించి, పురుషుడి గురించి, అప్పటి వరకు తెలుగు వచన కవులు రాయని వస్తువులతో, శిల్పంతో ప్రయోగాత్మక భాషలో తెలంగాణ భాషను మొట్ట మొదటి సారి ఉపయోగించి కవిత్వాన్ని సృష్టించిన ఆధునికానంతర వచన కవితా లెజెండరీ శ్రీనివాస్ దెంచనాల. అందుకే ప్రపంచ ప్రఖ్యాత వచన కవి వేగుంట మోహన ప్రసాద్ గారు తెలుగు సాహిత్యం లో దెంచనాల మోస్ట్ పోస్ట్ మోడరనిస్టిక్ కవిత్వం శిలాక్షరం అన్నారు. మధ్యతరగతి, అగ్రవర్ణ , పురుషాధిక్య, అంధ సంప్రదాయ భావజాలాలతో, ఏమాత్రం ఆధునిక నటన , దృశ్య కల్పన , దర్శకత్వ ప్రతిభ లేక మెలొడ్రామా, ఫిల్మి లతో పరిషత్తు పోటీల కంపు కొడుతున్న తెలుగు రంగస్థలాన్ని తన రాజకీయ కళాత్మక తాత్విక ప్రతిభతో ఒక సరికొత్త ఆధునికానంతర ఒరిజినల్ ప్రజా తెలుగు నాటకాన్ని 1987 లోనే వూరేగింపు తో సృష్టించడం మొదలు పెట్టాడు శ్రీనివాస్ దెంచనాల. తరువాత బలి, దొంగ సత్తెయ్య, ఆదిశక్తి, మూగవాని పిల్లనగ్రోవి, మట్టి బండి, మా వూళ్ళో మా రాజ్యం, చెంచులక్ష్మి సారంగధర, పద్మవ్యూహం, తేనెటీగలూ పగబడతాయి, కదలిక, ఫర్ సేల్ మొదలయిన ఎన్నో ప్రఖ్యాత నాటకాలు తయారు చేసి దేశమంతా ప్రదర్శించారు. త్వరలో కుమరం భీము కల, రక్త కళ్యాణం కాలజ్ఞానం ప్రదర్శించ బోతున్నారు. శ్రీనివాస్ దెంచనాల గారు 2024 పద్మశ్రీ అవార్డు కూ నామినేట్ చేయబడ్డారు. వారు కేంద్ర సంగీత నాటక అకాడమీ జూనియర్ ఫెలోషిప్ అవార్డును, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి అవార్డునూ, తెలుగు యూనివర్సిటీ వారి ప్రతిభ పురస్కారం అవార్డునూ, ఆర్ట్ కొలాబరేషన్ అవార్డునూ, అభినయ జాతీయ దర్శకుడు అవార్డునూ, తెలంగాణ విశ్వకర్మ సంఘం వారి రంగస్థల భూషణ అవార్డునూ, మరెన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులనూ స్వీకరించారు.

## జంతు హింసను వ్యతిరేకించే వారి కోసం సాత్విక్ సర్టిఫికేషన్ ఫుడ్‌ను తీసుకు వస్తున్నాం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : బౌద్ధ, జైన మతస్తులతో పాటు జంతు హింసను ఇష్టపడని వేగాన్స్ కోసం పూర్తి స్థాయి శాఖార వస్తువు లేక ఆహార పదార్థాంగా గుర్తించేందుకు గాను సాత్విక్ సర్టిఫికేషన్ ముందుకు తీసుకువచ్చినట్లు సాత్విక్ సర్టిఫికేషన్స్ వ్యవస్థాపకులు అభిషేక్ బిశ్వాస్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాత్విక్ సర్టిఫికేషన్స్ బ్రోచర్లు, లోగోలను సాత్విక్ సర్టిఫికేషన్స్ సింగపూర్ డైరెక్టర్ హుజాంగ్ హంగ్, ఆక్టాగ్ ఫూడ్స్ సీఈవో దీపక్ గోయెల్, డైరెక్టర్ రిద్ధీ వత్సానితో కలిసి ఆవిష్కరించారు. అభిషేక్ మాట్లాడుతూ బౌద్ధ, జైన మతస్తులు, శాఖాహారులు హోటళ్లు, రెస్టారెంట్లు, మార్కెట్లో వివిధ రకాల ఆహార ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు ఇబ్బందులు పడుతుంటారని, అలాంటి వారికి పూర్తి స్థాయిలో శాఖాహార ఆహార పదార్థాలు అందాలన్న ఉద్దేశ్యంతో సాత్విక్ సర్టిఫికేషన్స్ ఆర్గనైజేషన్ ను స్థాపించామన్నారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నగరాలతో పాట ఆస్ట్రేలియా లాంటి దేశాల్లోనూ పలు ఆహార ఉత్పత్తి సంస్థలు తమ సర్టిఫికేషన్స్ పొందుతున్నాయని తెలిపారు. సాత్విక్ సర్టిఫికేట్ పొందాలంటే కనీసం నెల రోజులు పడుతుందని, అన్ని రకాల పరీక్షలు, నిర్ధారణలు జరిగిన తర్వాత తమ లోగోతో కూడిన సర్టిఫికేట్ను అందజేస్తామన్నారు. తమ సర్టిఫికేషన్ పొందిన హోటళ్లలో వందకు వంద శాతం వెజిటేరియన్ ఆహార పదార్థాలు అందిస్తారన్నారు.

## పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్‌ను కలిసిన టిఎన్‌జిఓ కార్యవర్గ ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్ హుస్సేనీ,జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్‌లు శుక్రవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్‌ను మర్యాద పూర్వకంగాకల్సి వినతిపత్రం అందజేశారు. 2021సంవత్సరంలో కొందరు అధికారులు అవినీతి కార్యకలాపాలకు పాల్పడగా,ఆ విషయంపై ఫిర్యాదుచేసి,మూడు సంవత్సరాలు అయినప్పటికి, ఏలాంటి విచారణ చేపట్టలేదని,అవినీతి కార్యకలాపాలకు పాల్పడిన అధికారులను శాఖలో పనిచేస్తున్న కొందరు పైస్థాయి అధికారులు కాపాడుతూ వస్తున్నారని కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు కమీషనర్ వెంటనే స్పందించి,ప్రధాన రేషనింగ్ అధికారికి ఫోన్‌చేసి,వారికి సమస్యను వివరించి త్వరగా నివేదికను పంపించాలని,నివేదిక అందిన వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు చెప్పారు.



# నికర జ్యువలరీ షాప్ ప్రారంభించిన దాసోజ్ శ్రావణ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరంలో నీ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు శ్రీనివాసచార్యులు నికర డైమండ్ జ్యువెలరీ ప్రారంభించడం అభినందనీయం అని బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ దాసోజ్ శ్రావణ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పంజాగుట్ట లోని గలేరియా మాల్ లో ఈ ప్రారంభ కార్యక్రమా నికి దాసోజ్ శ్రవణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... డైమండ్ జ్యువెలరీ అంటే కేవలం డబ్బున్న వా ళ్ళు మాత్రమే కొనుక్కుంటారనే అపోహను నికర జ్యువలరీతో శ్రీనివాసచారి తొలగించారని ఆయన పేర్కొన్నారు. స్వీయ ఆలోచనతో తనకున్న సృజన నాత్మకత శక్తితో నగర ప్రజలకు నికర జ్యువెలర్స్ అందుబాటులోకి తేవడం అభినందనీయం అన్నా రు. రోస్ గోల్డ్, వైట్ గోల్డ్, యెల్లో గోల్డ్ చిన్న నుంచి పెద్ద వరకు అన్ని రకాల ఫైకట్ జ్యువెలరీ తయారు చేయబడుతున్నాయని అన్నారు. నికార అంటే 'నీ' అంటే నిజాం, 'కా' అంటే కాకతీయ, 'రా' అంటే రాచకొండ అనే మన తెలంగాణ స్థానికతను ప్రతి బించేలా




ఈ పేరుని రూపొందించారని అన్నారు. టాటా, బిర్లాలు, కార్పొరేట్ శక్తులు ఈ రంగంలో ప్రవేశించి విశ్వకర్మల ఆత్మవిశ్వాసం దెబ్బతీశారని అన్నారు. ఇలాంటి మరిన్ని బ్రాంచీలు నగరంలో స్థాపించాలని ఆయన ఆకాంక్షించారు. పెద్ద ఎత్తున ఈ షాప్ లో నగర ప్రజలు కొనుగోలు చేయాలని కోరారు.

# బొబ్బిలికి సత్కారం



ముషీరాబాప్ మేజర్ న్యూస్ : బొబ్బిలి భాస్కర్ రెడ్డి కి ఘంటసాల అవార్డు ప్రధానం చేశారు.జ్3వీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభ లో ఈ కార్య క్రమం జరిగింది.రిటైర్డ్ ఐ ఏ ఎస్ డాక్టర్ కేవీ రమణాచారి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఫౌండేషన్ చైర్మన్ గుడిబండి వెంకట రెడ్డి కార్య క్రమాన్ని నిర్వహించారు

## కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ కుమారుడి వివాహంలో పాల్గొన్న మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ కుమారుడు మహ్మద్ ఆఫ్సర్ మోహియుద్దీన్ వివాహం వేడుకలు గురువారం రాత్రి సరూర్‌నగర్ బాలాజీనగర్‌లోని ఎం.ఎన్.ఆర్. గార్డెన్స్‌లో ఘనంగా జరిగాయి. ఈ వివాహ వేడులకు ముఖ్య అతిథిగా మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీతోపాటు పలువురు పార్టీ ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలు,పార్టీ సీనియర్ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## ప్రతీ ఒక్కరు ప్రొటీన్ ఫుడ్ తీసుకోవాలి నటుడు శ్రీకాంత్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిత్యం తీసుకునే ఆహారంలో వ్యాయామం చేస్తున్నవారు, ప్రొఫెషనల్స్ మాత్రమే కాకుండా ప్రతీ ఒక్కరు ప్రొటీన్ ఫుడ్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సినీ నటుడు, హీరో శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్లో ఫిట్నెస్ రివైవల్ అధినేత, సెలబ్రిటీ ఫిట్నెస్ ట్రైనర్ వెంకట్, ప్రముఖ వైద్యుడు అమర్నాథ్ సంయుక్తంగా రూపొందించిన జాయింట్ న్యూట్రిషియన్ ఉత్పతుల ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఫిట్గా ఉండటానికి ప్రతీ ఒక్కరు ప్రయత్నిస్తున్నారని ఆ ప్రయాణంలో మంచి ప్రొటీన్ ఉన్న ఫుడ్ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని ప్రొటీన్ ఫుడ్ తీసుకోవాలని అన్నారు. మార్కెట్లో ఎన్నో ప్రొటీన్లు ఉంటాయని కానీ మేం తయారు చేసిన ప్రొటీన్ ఫుడ్లో ఆయుర్వేద పదార్థాలు వినియోగించామని, అశ్వగంధ, అర్జునతో పాటు పలు కీలక పదార్థాలు వినియోగించినట్లు ఫిట్నెస్ రివైవల్ అధినేత వెంకట్ అన్నారు. డాక్టర్ అమర్నాథ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తీసుకునే ఆహారంలో 50 నుంచి 60 గ్రాముల ప్రొటీన్ అవసరం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హీరోయిన్ హెబ్బాపటేల్, ప్రముఖ నిర్మాత ఏఎంరత్నం, నటులు బాలాదిత్య, శ్రవణ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# డీహైడ్రేషన్ కోసం (ప్రపంచ ఆరోగ్య సంస్థ) - సిఫార్స్ చేసిన ఓఆర్ఎస్ తీసుకోండి కానీ షుగర్ డ్రింక్స్ కాదు నిపుణులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వేసవి వేడి పెరుగుతున్న వేళ, పెరుగుతున్న అతిసార కేసులు పిల్లల జీవితాలపై తీవ్ర ప్రభావం చూవుతాయి కాబట్టి సురక్షితమైన ఓఆర్ఎస్ ఉపయోగం యొక్క కీలక పాత్రను కీలకమని నిపుణుల తెలిపారు. భారతదేశం లో మండుతున్న ఎండలతో పాటుగానే డీహైడ్రేషన్ సమస్యను ఎదుర్కోవడంలో ఒక క్లిష్టమైన సవాలును సైతం ఎదుర్కొంటోందనీ, ముఖ్యంగా పెల్లలలో, మరణాలకు మూడవ ప్రధాన కారణమైన అతిసార కేసుల పరంగా సవాళ్ళను ఎదుర్కొంటుందనీ వారు తెలిపారు .ఓరల్ రీహైడషన్ సాల్ట్స (ఓఆర్ఎస్) ఒక ముఖ్యమైన ఔషధం అయినప్పటికీ, ఇటీవలి ఎన్ఎఫెచ్ఎస్ -5 డేటా అతిసారంతో బాధపడుతున్న పిల్లలలో 60.6% మాత్రమే ఓఆర్ఎస్ ని అందుకుంటు న్నారని వెల్లడిస్తుందనీ, ఇది అవగాహన మరియు సరైన వినియోగం పెరగాల్సిన ఆవశ్యకతను హైలైట్ చేస్తుందనీ వారు తెలిపారు. ఫిలిం నగర్ లోని మాగ్నా సెంటర్లోని చీఫ్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ శివరంజని సంతోష్ మాట్లాడుతూ పిల్లలలో డైయేరియా మరియు డీహైడ్రేషన్ సమస్యను నిర్వహించడంలో ఓరల్ రీహైడషన్ సాల్యూషన్ (ఓఆర్ఎస్) యొక్క ముఖ్యమైన పాత్రను వెల్లడిస్తూ, డయేరియా కారణంగా వేగంగా శరీరం లో నీటి శాతం తో పాటుగా ఎలక్ట్రోలైట్ సష్టానికి దారితీస్తుంది. ఫలితంగా తీవ్రమైన డీహైడ్రేషన్ కు దారితీస్తుంది. సూటిగానే అయినప్పటికీ శరీరం లో నీటి శాతం మరియు ఎలక్ట్రోలైట్లను ఓఆర్ఎస్ వునరుద్ధరిస్తుంది. ఐదేళ్లలోపు పిల్లలను త్వరగా కోలుకునేలా చేసే అత్యంత ప్రభావవంతమైన నివారణ ఇది. ప్రభావవంతంగా మాత్రమే కాకుండా సురక్షితంగా కూడా ఓఆర్ఎస్ ఉంటుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సరైన పరిమాణం లో లేని ఉప్పు లేదా చక్కెర మిశ్రమాలు హానికరం. సరైన డీహైడ్రేషన్ చికిత్సకు నీరు మరియు ఎలక్ట్రోలైట్ల యొక్క ఖచ్చితమైన సమతుల్యత అవసరం. సరికానటువంటి రీతిలో ఇంట్లో తయారుచేసిన సొల్యూషన్స్ లేదా అధిక చక్కెర పానీయాలను ఉపయోగించడం వల్ల ఈ సమతుల్యత దెబ్బతింటుంది, ఇది తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు దారి తీస్తుంది. డీహైడ్రేషన్ పెరగటం తో పాటుగా మరియు కొన్ని సందర్భాల్లో మరణం కూడా సంభవించవచ్చు అని అన్నారు. వేసవి కాలంలో సరైన హైడ్రేషన్ ను నిర్ధారించడానికి, ప్రజా అవగాహన ప్రచారం ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ప్రమాణాలతో కూడిన ఓఅర్ఎస్ సొల్యూషన్స్ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. గుర్తించదగిన బ్రాండ్లు అయినటువంటి ప్రోలైట్ ఓఆర్ఎస్, డాక్టర్ మొరేసెస్ ఓఆర్ఎస్, లేదా ఓఆర్ఎస్ వాలైట్ వంటివి ఈ ప్రమాణాలకు కట్టుబడి ఉన్నాయి, డి హైడ్రేషన్ ను ఎదుర్కోనడానికి సురక్షితమైన మరియు సమర్ధవంతమైన మార్గాన్ని అందిస్తాయి. డాక్టర్ ఎం సురేంద్రనాథ్, హెడ్ డిపార్ట్మెంట్ అఫ్ పీడియాట్రిక్స్, విజయ్ మేరీ హాస్పిటల్, హైదరాబాద్, మరియు ఐఏపి తెలంగాణ మాజీ ప్రెసిడెంట్, సెంట్రల్ ఐఏపి మాజీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఓఆర్ఎస్ ని ఎంచుకునేటప్పుడు, ముఖ్యంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు దాని అవసరాన్ని పెంచుతున్నప్పుడు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరాన్ని హైలైట్ చేస్తూ, విరేచనాలు మరియు డిహైడ్రేషన్ కు ప్రభావవంతంగా చేయడానికి సరైన ఓఆర్ఎస్ ఎంచుకోవడం అవసరం, ముఖ్యంగా వేడిగా ఉండే నెలల్లో ఇటువంటి పరిస్థితులు ఎక్కు వగా ఉంటాయి. ఓఆర్ఎస్ మరియు వాణిజ్యప రంగా లభించే చక్కెర పానీయాల మధ్య తేడాను గుర్తించడం చాలా ముఖ్యం. ఈ పానీయాలు కొన్ని ఎలక్ట్రోలైట్లు మరియు ద్రవాలను అందించగలవు. కానీ, అవి వేగవంతమైన మరియు సమర్థవం తమైన రీహైడషన్కు అవసరమైన ఖచ్చితమైన గ్లూకోజ్-సోడియం మరియు పొటాషియం సమతుల్యతను కలిగి ఉండవు. అందువల్ల, చక్కెర పానీయాలకు బదులుగా ప్రప్రంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన ఓఆర్ఎస్ సూత్రీకరణలను ఉపయోగించడం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా కీలకం. వేసవిలో డిహైడ్రేషన్ ప్రభావానికి ఎక్కువగా గురయ్యే పిల్లలకు ఇది చాలా ముఖ్యం... అని అన్నారు. అపోలో క్లినిక్లోని సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ మదప్ కరుణ మాట్లాడుతూ సమాచారంతో తగిన ఎంపికలు చేయడం చాలా కీలకం. వేసవి వేడి రోజుల్లో అతిసారం కారణంగా డీహైడ్రేషన్ ను ఎదుర్కొన్నప్పుడు, డీహైడ్రేషన్కు చికిత్స చేయడానికి అనుచితమైన చక్కెరతో కూడిన పానీయాల కంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదించిన ఓఆర్ఎస్ సొల్యూషన్లకు ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. ఓఆర్ఎస్ యొక్క ప్రయోజనాలను మరియు దాని సముచితమైన ఉపయోగాన్ని అర్థం చేసుకోవడం ద్వారా, మేము వ్యక్తులు మరియు కుటుంబాలను వారి స్వంత ఆరోగ్యానికి, ప్రత్యేకించి వేడి వేసవి నెలల్లో హీరోలుగా మార్చడానికి తగిన సాధికారత ఇవ్వగలము. ఈ పరిజ్ఞానం ప్రతి సంవత్సరం వేలాది మంది పిల్లల ప్రాణాలను రక్షించడంలో సహాయపడుతుంది.. అని అన్నారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలోని సిటీ మెట్రో ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం 129 డివిజన్ మహిళా అద్యక్షులు హేమలతరెడ్డి కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మన్, శ్రీనివాస్, యాదయ్య, బాలక్రిష్ణ, మల్లేష్, మహేష్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## తొట్టెల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ లోని యస్.యం.ఎన్.ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం మల్లంపేట్ నాయకులు అరుణ్ కుమార్తె తొట్టెల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పాక్స్ చైర్మన్ ఎం. బాలరెడ్డి, నాయకులు హన్మంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సత్కారం



సీనియర్ జర్నలిస్ట్ ముషీరాబాద్ లో ఏకైక మహిళ జర్నలిస్ట్ నాగ వాణి కి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ తో సత్కరించారు **:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## ఘనంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ శాసనమండలి కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి వారిని కలిసి శాలువాతో సత్కరించి, వుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వుట్టినరోజులు మరెన్నో జరువుకోవాలని, రాజకీయ ప్రస్థానంలో మునుముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ఫేక్ న్యూస్‌ను రాయొద్దు

### నటుడు శ్రీకాంత్

నిజమైన వార్తలు రాస్తే చాలా మంచిదని కానీ తప్పుడు వార్తలు రాస్తే అలాంటి వెబ్సైట్లపై, ఛానెళ్ళపై ఫిర్యాదు చేస్తానని వారు న్యాయపరంగా చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుందని సినీ నటుడు శ్రీకాంత్ అన్నారు. రేవ్ పార్టీ ఘటన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను రేవ్ పార్టీలో ఉన్నట్లు వచ్చిన వీడియోలో ఉన్నది తాను కాదని చెప్పినా కూడా కొంత మంది ఇంకా వాటిని తానే అన్నట్లుగా ప్రసారం చేస్తున్నారని అది మంచి పద్ధతి కాదని అన్నారు. అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. తాను పోలీసులకు, కోర్టుల్లోనే ఫిర్యాదు చేయాల్సి వస్తుందని అన్నారు. తనది రేవ్ పార్టీలకు వెళ్లే నేచర్ కాదని ఆయన అన్నారు.

## నేడు హయత్ నగర్ ఏరియా విద్యుత్ సరఫరాలో 90 నిమిషాల పాటు అంతరాయం-ఏ ఈ ఆంజనేయులు

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :25 శనివారం కింది 11 కె.వి ఫీడర్లలో చెట్ల నరికివేత కోసం మరియు కొన్ని చిన్నపాటి నిర్వహణ పనుల కోసం 90 నిమిషాల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కె.వి హయత్నగర్ ఎస్ ఎస్ నుండి 11 కె.వి హయత్నగర్ ఫీడర్. 11:00 గంటల నుండి 12:30 గంటల వరకు. శ్రీనివాస పద్మావతి తెలంగాణ పద్మావతి ఫాతిమా నగర్ ఓల్డ్ హయత్ నగర్ అయ్యప్ప ఉషోదయ కాలనీలలో మరియు11 కె.వి హయత్నగర్ ఫీడర్ నుండి 33/11 కె.వి హయత్నగర్ ఎస్ ఎస్ 15:00 గంటల నుండి 16:30 గంటల వరకు అయ్యప్ప నేతాజీ దసరా టెంపుల్ సాయి కాలనీలలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులందరూ పైన పేర్కొన్న వ్యవధిలో విద్యుత్ సిబ్బందితో సహకరించాలని కోరారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ తీగల కు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు 33/11కేవీ ప్రశాంతి హిల్స్ ఎస్ ఎస్ నుండి వెలువడే 11కేవీ మిథిలా నగర్ ఫీడర్ లో మధ్యాహ్నం 3 గంటల నుండి 4:30 గంటల వరకు 33/11కేవీ ఆలీప్ ఎస్ ఎస్ నుండి వెలువడే 11కేవీ పంచవతి ఫీడర్ లో వెంకటేశ్వర ఆలయ ప్రాంతం, మిథిలా నగర్ సర్కిల్ ఏరియా, ఆర్కే లేఅవుట్, ఆదిత్య వెంచర్ ఏరియా, డాలర్ హిల్స్ ఏరియా, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్తు ఆపివేయబడుతుందని ప్రగతి నగర్ ఏఈ డి. సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

